VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ జనవరి 05 ఆదివారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 171

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




**చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి**
**ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే**



## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు
# మళ్ళీ వస్తాయి

హైదరాబాద్: కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.

> **చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం**
>
> **ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది**
>
> **సిఎం చేతకాని తనం బయపడుతోంది**
>
> **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు**

## వ్యవసాయ భూములకే
# రైతుభరోసా



> **2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం**
>
> **భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం**
>
> **ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం**
>
> **వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ**
>
> **జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం**
>
> **మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్**

హైదరాబాద్: తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ. 12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్




> **గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు**
>
> **గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది**
>
> **గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో**
>
> **ప్రధాని మోడీ**


న్యూఢిల్లీ: వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ

మిగతా 2లో

# చీటింగ్ అంటేనే కాంగ్రెస్



హైదరాబాద్: కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్థ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.



# ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో పేలుడు

> **ఒకరి మృతి..మరొకరి పరిస్థతి విషమం**
>
> **మృతుడు బచ్చన్నపేటకు చెందిన కనకయ్యగా గుర్తింపు**
>
> **ఘటనాస్థలిని సందర్శించిన విప్ బీర్ల అయిలయ్య**

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించి ఒకరు మృతి చెందారు. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌కూ ్లజివ్ పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో

మిగతా 2లో



## తెలుగు అంతరించే
# ప్రమాదం

> **ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన**
>
> **తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు**
>
> **సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే**
>
> **ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి**

**హైదరాబాద్:** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరు గయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపం లో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.




**శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్**




**"డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్**

## శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా దిగింది. ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. గుర్తించిన పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరారు. ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సేఫ్‌గా ల్యాండవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణిస్తున్నారు.

గత నెల 21న శంషాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. చెన్నై నుంచి పుణె వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన విమానం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం సుమారు మూడు గంటల పాటు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. అనంతరం విమానాన్ని పైలట్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణిస్తున్నారు.

## వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం : వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు

**గుంటూరు:** వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమని వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. గుంటూరు విజ్ఞాన్ యూనివర్శిటీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వ్యవసాయంపై కనీస దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. యాంత్రికరణను ప్రోత్సాహిస్తామని వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలో ప్రవేశపెడతామని తెలిపారు. వ్యవసాయంలో భూసార పరీక్షలు అవసరమన్నారు. భూసార పరీక్షలకు కూడా ఆధునిక టెక్నాలజీ వచ్చిందని.. సేంద్రీయ వ్యవసాయ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం ప్రకృతి విపత్తులను తట్టుకుంటుందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో రైతులకు అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయలో యాంత్రికరణ అవసరమన్నారు. సాంకేతికతను జోడించి వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కవ లాభాలు వచ్చేలా వ్యవసాయం చేయాలని అన్నారు. నూతన విధానాలతో వ్యవసాయ సాగు చేయాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయల సూచనలు చేశారు. కాగా.. గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్శిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు పురస్కారాలు ప్రధానం చేశారు. రైతు నేస్తం ఫౌండేషన్ – విజ్ఞాన్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. మొత్తం 250 మంది రైతులకు పురస్కారాలు వరించాయి. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రైతులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడితో పాటు ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య , రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బెదిరించి టీడీపీ సభ్యత్వాలు నమోదు : గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం:** టీటీడీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పలు విమర్శలు గుప్పించారు. ముచ్చెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బెదిరించి, మభ్యపెట్టి ప్రజల నుంచి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. ఆ గ్రామంలో టీడీపీ తప్ప వేరేపార్టీలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వంపై దొంగలెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే వారి ఆధార్ కార్డులు తీసుకుని సభ్యత్వాలు నమోదు చేశారని విమర్శించారు. ముచ్చెర్ల గ్రామంలో వందకు వంద శాతం టీడీపీ సభ్యత్వం నమోదు అనేది పచ్చి అబద్ధం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలో 1400 మంది ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదయిందని చెప్తున్నారని.. కొన్ని చోట్ల బెదిరించి సభ్యత్వం నమోదు చేశారని ఆరోపించారు. ముచ్చెర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ బలంగా ఉంది..ఈ గ్రామంలో వైసీపీతో పాటు జనసేన, బీజేపీ పార్టీలు లేవా అని ప్రశ్నించారు. ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ వైసీపీ గెలుచుకుందన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి టీడీపీ నేతలు ప్రజలు వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని టీడీపీ సభ్యత్వం నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. 100 శాతం సభ్యత్వం జరిగిందని మంత్రి లోకేష్ ముచ్చెర్ల గ్రామానికి ఎలా వస్తారని ప్రశ్నించారు. ముచ్చెర్ల గ్రామంలో 600 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టేసే ప్రయత్నంలో భాగంగా సభ్యత్వంపై దొంగ లెక్కలు చెబుతున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం
వ్యక్తం చేశారు. మరోవైపు టీటీడీ లెటర్ అమ్ముకునే స్థితికి హోంమంత్రి అనిత పేషి చేరుకుందని విమర్శించారు అమర్నాథ్. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు టీటీడీ లెటర్ గురించి ఏమీ చెపుతారని ప్రశ్నించారు. మంత్రులు నెల వారీగా వసూళ్లు చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ ఆరోపణలు గుప్పించారు.

## ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో పేలుడు



ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్





అమరావతి: విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ముందుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మంత్రి లోకేశ్.. తరగతి గదులు, కెమిస్ట్రీ ల్యాబ్ పరిశీలించారు. అనంతరం క్లాస్ రూముల్లో విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం అందించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కళాశాలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. అయితే డొక్కా సీతక్క మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ అన్నారు. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ కనిపించినా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మీరంతా బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. మీలో ఒక్కడిగా నన్నూ భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని" చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని కోసం ఈ ఏడాదికి రూ. 29.39 కోట్లు విడుదల చేయగా.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్ల నిధులు కేటాయించారు. విద్యార్థులను చదువు వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు భోజనం అందించింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దాన్ని రద్దు చేసింది. అమ్మఒడి ఇస్తున్నామనే వంకతో వారికి భోజనం దూరం చేసింది. అయితే నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో అనేక మంది విద్యార్థులు తమకు మళ్లీ ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హామీ ఇచ్చిన లోకేశ్ అధికారంలోకి రాగానే పథకం అమలుకు జీవో జారీ అయ్యేలా కృషి చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు.

## ఎట్టకేలకు బాలికల ఆచూకీ లభ్యం

**ఉచిత బస్సు కావడంతో సరదాగా షికార్లు**

**సెల్‌ఫోన్ ఆధారంగా ఆచూకీ గుర్తింపు**

**నిజామాబాద్:** అదృశ్యమైన నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ ఎట్టకేలకు లభించింది. సెల్‌ఫోన్ ఆధారంగా వారిని గుర్తించారు. దీంతో తల్లిదండ్రుడు ఊపిరి పీల్చుకున్నారు. ఉచిత ప్రయాణం కావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కిన బాలికలు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో చక్కర్లు కొట్టారు. ఓ విద్యార్థిని వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా వారిని ట్రాక్ చేసిన పోలీసులు ఎట్టకేలకు కేసును ఛేదించారు. వారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఒకేసారి బాలికలు తప్పిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేసును సవాల్‌గా తీసుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ చాకచక్యంగా పరిష్కరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు స్థానికంగా ఉన్న బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాలకు వెళ్లి చూసొద్దామని ఆ ముగ్గురు స్నేహితురాళ్లు ఎ÷-లాన్ చేశారు. అనుకున్నదే తడవుగా ఈనెల 2న(గురువారం) ఉదయం పాఠశాలకు వెళు _న్నామని చెప్పి ఇంట్లో నుంచి వచ్చేశారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్లకుండా బోధన్ బస్సు ఎక్కి వెళ్లిపోయారు. అయితే స్కూల్‌కి రాకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. ఉదయాన్నే బయలుదేరి పాఠశాలకు వచ్చారని తల్లిదండ్రులు చెప్పగా.. ఇక్కడికి రాలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. మేరకు బాలికల కోసం వారివారి తల్లిదండ్రులు తీవ్రంగా గాలించారు. గురువారం సాయంత్రం వరకూ వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు విద్యార్థులు పలు ప్రాంతాలను చుట్టేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడుకున్నారు. ముందుగా వారు నవీపేట నుంచి బోధన్ వెళ్లారు. అనంతరం బోధన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం నవీపేటకు చేరుకున్నారు. అయితే మళ్లీ వాళ్లు ఆటోలో నిజామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఓ బాలిక మాత్రం తాను రానని చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆ విద్యార్థిని తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసింది. తాము నిజామాబాద్‌లో ఉన్నట్లు చెప్పగా తిరిగి అక్కడికి వెళ్లిపోయింది.
అయితే బాలిక అక్కడికి వెళ్లే సరికి మిగతా ఇద్దరూ అక్కడ లేరు. దీంతో విద్యార్థిని నిజామాబాద్ బస్టాండ్‌లోనే ఉండిపోయింది. అప్పటికే వీరి కోసం గాలిస్తున్న పోలీసులకు ఈ చిన్నారి కనిపించింది. వెంటనే ఆమెను రక్షించి అసలేం జరిగిందంటూ ఆరా తీశారు. దీంతో జరిగిన విషయం పోలీసులకు చెప్పింది. బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ఇద్దరి కోసం పోలీసులు గాలించారు. ఓ విద్యార్థిని వద్ద సెల్ ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని దాన్ని ట్రాక్ చేశారు. దీంతో వారు కరీంనగర్ నుంచి నిజామాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్నారు. శు క్రవారం సాయంత్రం వారు బస్టాండ్‌కు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము గురువారం రాత్రంతా కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్నట్లు విద్యార్థినిలు చెప్పారు. అనంతరం ముగ్గురికీ కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు.. తల్లిదండ్రుల వద్ద వారిని చేర్చారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

## తమిళనాడులో ప్రారంభమైన జల్లికట్టు

### పోటీల్లో పాల్గొననున్న 600పైగా ఎద్దులు



చెన్నై: తమిళనాడులో సంప్రదాయ జల్లికట్టు క్రీడలు మొదలయ్యాయి. తమిళనాడులో పొంగల్ పండుగ సందర్భంగా ఏటా జనవరిలో జల్లికట్టు నిర్వహిస్తారు. పరుగెత్తే పశువులను పట్టుకుని నిలువరించేందుకు యువకులు ప్రయత్నిస్తారు. అలాగే గ్రౌండ్‌లో ఎద్దులను లొంగదీసుకుని వాటిపై ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడతారు. తాజాగా పుదుక్కోట్టై జిల్లాలో జల్లికట్టు క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తచ్చన్‌కురిచిలో జరిగిన ఈ జల్లికట్టు క్రీడలో తిరుచ్చి, దిండిగల్, మనప్పరై, పుదుక్కోట్టై, శివగంగై జిల్లాల నుంచి దాదాపు 600కి పైగా ఎద్దులు పాల్గొన్నాయి. సుమారు 300 మందికిపైగా యువకులు ఎద్దులను నిలవరించేందుకు పోటీపడ్డారు. జల్లికట్టు ఉత్సవం..! తమిళనాడు రాష్ట్రంలో ఇది అనాదిగా వస్తున్న ఆచారం..! ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా తమిళనాడులో జల్లికట్టు ఉత్సవం జరుపుకుంటారు. జల్లికట్టు అంటే ఎద్దులను, కోడెలను బెదరగొట్టి ఒక మార్గం గుండా గుంపులుగా వదిలిపెడుతారు. గుంపులుగా పరుగులు తీస్తున్న ఎద్దులను యువకులు లొంగిదీసే ప్రయత్నం చేస్తారు. అలా లొంగదీసిన వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. జనవరి నుంచి మే 31 మధ్య సాధారణంగా 120కిపైగా జల్లికట్టు ఈవెంట్‌లు నిర్వహిస్తారు. ఈ సంప్రదాయ ఎద్దుల క్రీడలను చూసేందుకు తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తుంటారు.

## కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు

### ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు.
ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

### ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే



హైదరాబాద్: చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే
కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన
ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

## పోలవరం ఉత్తరాంధ్ర, సీమలకు వరం

**బనకచర్లతో రాయలసీమ ఇరిగేషన్‌కు గుండెకాయ**

**పట్టిసీమతో సాగునీటి సమస్యల పరిష్కారం**

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

విజయవాడ: పోలవరం అంటే రాయలసీమకు, ఉత్తరాంధ్రకు, ఈ రాష్ట్ర రైతాంగానికి వరం అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమ ఇరిగేషన్‌కు గుండెకాయ లాంటిదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 'పోలవరం అంటే ఒక జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు కాదు. పట్టిసీమ ప్రాజెక్టు కట్టకముందు రాయలసీమలో నీటి కోసం యుద్ధాలు జరిగేవి. తుంగభద్ర హై లెవెల్ కెనాల్‌లో నీళ్లు తక్కువ వస్తే.. రెండు టీఎంసీల నీటిని కర్నూలు నుంచి మళ్లించి ఇవ్వమని అనంతపురం జిల్లా రైతులు ధర్నా చేసేవారు. కర్నూలు వాళ్లు ఇవ్వొద్దని ధర్నా చేసే పరిస్థితి ఉండేది. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల ఆందోళనలు తగ్గాయి. కరవు గురించి శాసనసభలో చర్చలే లేకుండా పోయిన పరిస్థితి. ఒక చిన్న ప్రాజెక్టు రాయలసీమ భూభాగంలోని అనేక మార్పులకు కారణమైందని అన్నారు. పోలవరంపై సీఎం చంద్రబాబు ప్రధానంగా దృష్టిసారించారు. పోలవరం పూర్తిచేయడంతో పాటు బనకచర్ల వరకు నీళ్లు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్కడి నుంచే కర్నూలు, నంద్యాల, కడప, చిత్తూరు, అనంతపురం తదితర ప్రాంతాలకు నీరు చేరుతుంది. బనకచర్లకు నీటిని తీసుకెళ్లేందుకు నదుల అనుసంధాన ప్రాజెక్టును కూడా చేపట్టబోతున్నారు. అందుకే పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయబోతున్నారు. గత ఐదేళ్లలో పోలవరం పనులు ఆపిందెవరో జగన్ చెప్పాలి? మేం ఇచ్చిన హామీలు మాకు తెలుసు.. మీరు చెప్పనక్కర్లేదు. మేం వచ్చాక 74 కేంద్ర పథకాలు మళ్లీ అమలు చేస్తున్నాం.

వేగుచుక్క

# నిజాం షుగర్స్ పునరుద్ధరణకు ప్రభుత్వం సానుకూలం.

## రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యేలు, కేన్ కమిషనర్ వెల్లడి

### చెరకు సాగుకు ముందుకు రావాలని పిలుపు

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 4**





చెరకు రైతుల చిరకాల వాంఛ అయిన నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ వెల్లడించారు. నిజాం షుగర్స్ ను పునః ప్రారంభించే చర్యల్లో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని సరయు ఫంక్షన్ హాల్ లో స్థానిక శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన చెరకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యేలతో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు తదితరులు సదస్సులో భాగస్వాములయ్యారు.

చెరకు సాగుకు స్థానికంగా గల అనువైన పరిస్థితులు, చెరకు పంటతో సమకూరే లాభాలు, అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్ర పరికరాలు, అధిక దిగుబడిని అందించే వంగడాలు, చెరకు సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు తదితర విషయాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, విజయ్ కుమార్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. దశాబ్ద కాలం క్రితం వరకు కూడా కొనసాగిన నిజాం షుగర్స్ వివిధ కారణాల వల్ల 2015 నుండి మూతపడగా, ఈ కర్మాగారాన్ని తిరిగి తెరిపించి క్రషింగ్ చేపట్టాలంటే ప్రతిరోజూ కనీసం 3500 మెట్రిక్ టన్నుల చెరకు నిల్వలు అవసరం అవుతాయని, ఏడాదిలో 130 రోజుల వరకు గానుగ ఆడించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు చెరకు సాగుకు ముందుకు వస్తే ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని పునరుద్ధరింపజేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం నిజాం షుగర్స్ ను తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రికి సూచించగా, సీఎం సానుకూల వైఖరితో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యాక్టరీకి సంబంధించి పెండింగ్ లో ఉన్న సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. చెరకు పంట సాగుకు రైతులు సంసిద్ధత తెలిపితే, కర్మాగారాన్ని తెరిపించి నిజాం షుగర్స్ కు పూర్వ వైభవం చేకూరుస్తామని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు. చెరకు ఫ్యాక్టరీకి అనుబంధంగా ఉన్న డిస్టిల్లరీ యూనిట్ ను కూడా తెరిపించాలని దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇప్పటికే ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేసేందుకు ఎన్ని నిధులు వెచ్చించాల్సి వస్తుందనే దానిపై అధికారులు ప్రాథమికంగా అంచనాలు రూపొందించారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే చెరకు పంటను సాగు చేయాలని సూచించారు. ఆధునిక యాంత్రీకరణ అందుబాటులోకి వచ్చి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించుకునే వెసులుబాటు ఉందని, అధిక దిగుబడులను అందించే వంగడాలను విత్తుకుని సరైన యాజమాన్య పద్దతులను పాటిస్తే ముమ్మాటికీ చెరుకు లాభసాటి పంట అని అన్నారు.

షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ మాట్లాడుతూ, రైతుల కోరిక మేరకు నిజాం షుగర్స్ పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం సానుకూల వైఖరితో ముందుకెళ్తోందని అన్నారు. ఈ దిశగా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించగా, ఇటీవలే కమిటీ క్షేత్రస్థాయి సందర్శన జరిపిందని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను కూడా చెల్లించిందని అన్నారు. అయితే కనీసం 16 వేల నుండి 18 వేల ఎకరాల విస్తీర్ణంలో చెరకు పంటను సాగు చేస్తే ఫ్యాక్టరీలో క్రషింగ్ జరపవచ్చని సూచించారు. చెరకు సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం తరపున సబ్సిడీపై విత్తనాలను సమకూర్చడంతో పాటు అన్ని విధాలుగా తోడ్పడును అందిస్తామని అన్నారు. ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాల రైతుల నుండి చెరకు పంట సాగు చేసే విషయమై అభిప్రాయాలను సేకరించి, స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, చెరకు పంట సాగు పై రైతుల అభిప్రాయాలను తెలుసుకుని, ప్రభుత్వం నుండి వారు ఏమి ఆశిస్తున్నారనే విషయాలను తెలుసుకునేందుకు వీలుగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సదస్సులో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో చెరకు రైతులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు "సత్యశోధక్" విద్యార్థి.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, జనవరి 4:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (యస్. జి. యఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 9 వరకు మహారాష్ట్ర, జల్గవ్ కేంద్రంలోని ఛత్రపతి శివాజి మహారాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రీడా మైదానంలో జరగనున్న జాతీయస్థాయి జూనియర్ (అండర్ 18) సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి యస్. సిద్దార్థ ఎంపిక అయ్యారు. గత నెల 7 నుండి 9 వరకు ఆర్మూర్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్తాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయికి

ఎంపికైన యస్.సిద్దార్థ ను శనివారం పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ఆర్ నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని క్రీడల ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అబ్యాసం వలన నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. జాతీయ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన బాపూజీ వచనాలయం కమిటీ.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 4**

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును శనివారం బాపూజీ వచనాలయ కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ, బాపూజీ వచనాలయాన్ని సందర్శించాల్సిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగిందన్నారు. తెలంగాణలోని అతిపెద్ద డిజిటల్ లైబ్రరీగా బాపూజీ వచనాలయాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా బాపూజీ వచనాలయం వేదికగా నిలబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ, ఉన్నత చదువులకోసం ఎన్నో సంవత్సరాలగా ఈ లైబ్రరీ తోడ్పాటు అందించింది అన్నారు. విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల బుక్స్ ని అందుబాటులో ఉంచాలని వారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే బాపూజీ వచనలయాన్ని సందర్శిస్తాను అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మీసాల సుధాకర్ రావు, ఉపాధ్యక్షులు దాస్, సంయుక్త కార్యదర్శి సాంబయ్య, సభ్యులు ప్రతాప్ రుద్ర, కోవూరు జగన్, ఆమందు విజయ్, అరెట్టి లక్ష్మి నారాయణ, పాటి అనిల్ రెడ్డి, గోవింద్ ప్రసాద్ జవర్, తదితరులు పాల్గొన్నారు

# 6న నిజామాబాద్‌కు "విక్టరీ వెంకటేష్"

## 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా గ్రాండ్ గా లాంచ్ కు ఏర్పాట్లు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 4:**







జిల్లా కేంద్రానికి ఈ నెల 6న విక్టరీ వెంకటేష్ వస్తున్నారు.దిల్ రాజు సమర్పణలో విక్టరీ వెంకటేష్ నటుడుగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో శిరీష్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మించిన ' సంక్రాంతికి వస్తున్నాం 'ట్రైలర్ నగరంలోని కలెక్టర్ గ్రౌండ్ లో గ్రాండ్ గా లాంచ్ చేయానున్నట్టు దేవి సినిమా మేనేజర్ నాగేశ్వర్ రావు, లలితా మహల్ థియేటర్ యజమాని బెజుగం వెంకటేష్, శేఖర్ రెడ్డి, నరాల సుధాకర్, ప్రవీణ్ లు తెలిపారు. దేవి థీయేటర్ లో శనివారం సాయంత్రం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. విక్టరీ వెంకటేష్, బ్లాక్ బ్లస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే సాంగ్ సెన్సేషనల్ హిట్ గా నిలిచాయని అన్నారు. భారీగా జరిగే ఈ ఈవెంట్ కి సంక్రాంతికి వస్తున్నాం టీం అంతా హాజరు కానుంది అని తెలిపారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, సినిమాటోగ్రఫీని సమీర్ నిర్వహిస్తుండగా, ఎ.ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ , తమ్మిరాజు ఎడిటర్ స్క్రీన్ ప్లే: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ. యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ చేస్తున్నారు అని తెలిపారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా గ్రాండ్ గా విడుదల కానుండగా నిజామాబాద్ కు ప్రిరిలిజ్ వేడుకలకు విక్టరీ వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, సాయి కుమార్, నరేష్, గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్ మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి హాజరవుతారని సినిమా అభిమానులు, విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

# అంధుల అక్షర ప్రధాత లూయిా బ్రెయిలీ.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జనవరి 4:**



అంధుల కోసం లూయిా బ్రేల్ ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని కనుగొన్న అక్షర ప్రధాత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో లూయిా బ్రెల్ 216 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల సౌకర్యార్థం విద్యను అభ్యాసించుటకు బ్రెయిలీ లో అక్షరాలను కనుగొన్న వ్యక్తి అని అన్నారు. దివ్యంగులకు, అంధులకు ప్రభుత్వం చేయూత నిస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు బ్రెయిలీ లిపి లో బ్యాలెట్ పేపర్ ను కూడా ఎన్నికల కమీషన్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా గ్రంధాలయం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ వారిచే బ్రెయిలీ లిపి లో ప్రచురించబడిన బ్రేల్ క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి.డి.పి.ఒ. రోచిష్మ , దివ్యంగుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు నాలుగు హగ్గులు !

## ఒత్తిడి అధిగమించవచ్చు మీరూ ప్రయత్నించండి



రోజుకి నాలుగు హగ్గులతో ఒత్తిడి కచ్చితంగా మటుమాయం అవుతుందంటున్నారు మనసాలజిస్టు, మానసిక నిపుణులూ. ఇష్టమైన వ్యక్తులను కౌగిలించుకున్నప్పుడు శరీరంలో డోపమైన్, సెరాటోనిన్, ఆక్సిటోసిన్లాంటి హార్మోన్లు విడుదలవుతాయి. ఆందోళన, మానసిక ఒత్తిళ్లు దూరమవుతాయని శాస్త్రీయంగా ఎప్పుడో నిరూపితమైంది. ఇప్పుడు కొత్తగా తేలిందేమంటే.. పది సెకన్ల హగ్ ఒత్తిడి తగ్గించి రోగనిరోధకశక్తిని పెంచుతుందట. అదే ఓ 20 సెకన్లపాటు కావలించుకొని ఉంటే.. రక్తపోటు అదుపులో ఉండటమే కాదు.. ఒత్తిడివల్ల శరీరంలో విడుదలయ్యే విషతుల్యాలు ఆగిపోతాయట. ప్రేమికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు.. ఎవరైన్నాఈ హగ్గులకు అర్హులే. అధ్యయన ఫలితాలు 'ఫోర్బ్స్' పత్రికలో ప్రచురించారు.

# ఆర్అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్షా.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 4:**

నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేట్లాడుతూ, నగరంలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపైన అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు.

నాగారం మరియు కలెక్టరేట్ బైపాస్ లో నిర్మించిన 648 డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మతులకు ఇటీవల ప్రభుత్వం నుండి విడుదల అయినా 1.25 కోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బ్లాక్ వైస్ విభజించి వీలైనంత త్వరగా మరమ్మతులు ప్రారంభించి పనులు పూర్తి చేయాలనీ సూచించారు. నగరంలో వర్ని రోడ్ నుండి నాగారం వరకు,బస్వాగార్డెన్ రోడ్,రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి దత్తాత్రేయ గుడి వరకు మంజురైనా నాలుగు రోడ్ల నిర్మాణం, దత్తాత్రేయ గుడి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు.

నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు, నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారు.

# ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

హైదరాబాద్: ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు.